సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం ׀ 21 ׀ ఫిబ్రవరి ׀ 2024



కేజీహెచ్‌లో 'నవ్య'సేవలు
కేజీహెచ్‌లో క్యాన్సర్ సేవల్లో నవ్యతకు అంకురార్పణ జరిగింది. మంగళవారం ఈ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. 8లో



అప్పన్నకు ఆర్జిత సేవలు
సింహాచలం: భీష్మ ఏకాదశి పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి.



అష్టదళ పద్మారాధన
డాబాగార్డెన్స్: విశాఖ బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించారు.

న్యూస్‌రీల్

మత్స్యగుండం అభివృద్ధికి కృషి
- కలెక్టర్ విజయ సునీత


కలెక్టర్ విజయ సునీతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

హుకుంపేట: ప్రముఖ పుణ్య క్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రం మత్స్యగుండం, మత్స్యలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన కలెక్టర్ విజయ సునీత తెలిపారు. కుటుంబ సమేతంగా మంగళవారం ఆమె మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. మత్స్యగెడ్డలో మత్స్యదేవతలకు ప్రసాదాలను సమర్పించారు. మత్స్యదేవతలను చూసి ఆమె ఆశ్చర్యపోయారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మత్స్యగుండాన్ని సందర్శించడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందజేసి, ఆలయ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యగుండం మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మఠం శాంతికుమారి, ఆలయ కమిటీ ప్రతినిధులు తమర్బ అప్పారావు, గోపాల పాత్రుడు, పాంగి మత్స్యకొండబాబు, మఠం సింహాచలం నాయుడు, రమేష్‌నాయుడు, రాంబాబు నాయుడు, భీమ్‌బాబు, ఈశ్వరరావు, బాలయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో ఏడుగురికి పదోన్నతులు


పదోన్నతులు పొందిన ఉద్యోగులతో జిల్లా పరిషత్ చైరపర్సన్ సుభద్ర

మహారాణిపేట(విశాఖ): జిల్లా పరిషత్‌లో పలువురు ఉద్యోగులు పదోన్నతులు పొందారు. పదోన్నతులు పొందిన వారికి జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం పోస్టింగ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఆఫీస్ సబార్డినేట్లుగా పనిచేస్తున్న ఏడుగురికి రికార్డ్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని సుభద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సత్యనారాయణ, పరిపాలన విభాగం సెక్షన్ ఆఫీసర్ మంజులవాణి, కార్యాలయ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా నుంచి సొమ్ము మాయం
గంగవరం: మండలంలోని ఓజుబంద గ్రామానికి చెందిన తుర్సా ఆదిలక్ష్మి అనే గిరిజన మహిళ బ్యాంకు ఖాతా నుంచి రూ.24,600 మాయమయ్యాయి. వివరాల్లోకి వెళ్తే ఓజుబంద గ్రామానికి చెందిన ఆదిలక్ష్మికి గోకవరం కోఆపరేటివ్ బ్యాంక్‌లో సేవింగ్స్ ఖాతా ఉంది. ఈ ఖాతా నుంచి గత నెల 24న కాకినాడ జిల్లా జి.మామిడాడ ఏటీఎం నుంచి గుర్తుతెలియని వ్యక్తి రూ.24,600 డ్రా చేసి కాజేశాడు. బ్యాంకు ఖాతాలో సొమ్ము మాయం కావడాన్ని గుర్తించిన ఆదిలక్ష్మి వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కుంజం సత్యవతి సాయంతో పెదపూడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదిలక్ష్మికి ఏటీఎం గాని, ఫోను గాని లేవు. కానీ ఏటీఎం నుంచి సొమ్ము మాయం కావడంతో గ్రామస్తులు విస్మయానికి గురయ్యారు.

ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల పరిశీలన


ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ మయూర్ అశోక్, జేసీపీ ఫకీరప్ప

మహారాణిపేట(విశాఖ): మిలాన్–2024లో పాల్గొనేందుకు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ గురువారం విశాఖ విచ్చేస్తున్న నేపథ్యంలో.. పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఫకీరప్ప, ఐఎన్ఎస్ డేగా ఇన్‌చార్జి ఉదయ్ అగర్వాల్ మంగళవారం పరిశీలించారు. ఐఎన్ఎస్ డేగా ఎయిర్ బేస్, నౌకాదళ ప్రధాన కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఏసీపీ నరసింహమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, వైద్య ఆరోగ్యశాఖాధికారులు పాల్గొన్నారు.

జాఫ్రా ధరహాసం

మగువల అధరాలకు **మరింత అందాన్ని** ఇచ్చేది లిప్‌స్టిక్...**అటువంటి లిప్‌స్టిక్** తయారీలో వినియోగించే లిప్‌స్టిక్ గింజలుగా, **ఫుడ్ కలర్‌గా** వినియోగించే రంగుల **వంటగా** పిలిచే జాఫ్రా ధర **ఇప్పుడు అదరహో** అంటోంది. రంపచోడవరం **ఐటీడీఏ** ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరే **చేస్తున్న** కృషి ఫలించింది.దీంతో **ఈ ఏడాది** ఈ పంట ధర రెండు **రెట్లు పెరిగింది.** గత ఏడాది వ్యాపారులు కిలో గింజలను కేవలం రూ.50కి కొనుగోలు చేయగా ఈ ఏడాది రూ.150 చొప్పున సేకరిస్తున్నారు.

- ఫలించిన ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే కృషి
- జాఫ్రా మార్కెటింగ్‌కు ఐదుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు
- కిలో రూ.150కు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- ఈ ఏడాదే అధిక ధర


గిరిజన గ్రామంలో అరబెట్టిన జాఫ్రా కాయలను పరిశీలిస్తున్న పీహెచ్‌వో


చెట్ల నుంచి జాఫ్రా కాయలను సేకరిస్తున్న రైతులు

రంపచోడవరం: జిల్లాలో ఎప్పటి నుంచో జాఫ్రాను పండిస్తున్న గిరిజనులకు ఈ ఏడాది వచ్చినంత ధర ఎప్పుడూ రాలేదు. గిరిజనుల నుంచి జాఫ్రా విత్తనాలను తక్కువ ధరకు దళారుల కొనుగోలు చేసి మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు పీవో గుర్తించారు.ఈ ఏడాది ఐటీడీఏ ఆధ్వర్యంలో వెలుగు, జీసీసీల ద్వారా ఆ విత్తనాలు కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఎక్కువ మొత్తంలో జాఫ్రాను కొనుగోలు చేసే వ్యాపారులతో సమావేశం నిర్వహించి, ధర పెంచాలని సూచించారు.

చల్లని ప్రదేశాలు సాగుకు అనుకూలం

మన దేశంలో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అసోం, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్రలోని చల్లని వాతావరణం జాఫ్రాకు అనుకూలంగా ఉంది. అల్లూరి జిల్లాలో సుమారు 3వేల ఎకరాల్లో జాఫ్రాను సాగు చేస్తున్నారు. గతంలో గిరిజన రైతులు కొండ పోడు, పొలాల్లో కంచె మొక్కలుగా వేసేవారు. అయితే జాఫ్రా విత్తనాల కొనుగోలు పెరగడంతో రైతుల పొలాల్లో సాగు చేయడం మొదలు పెట్టారు. జిల్లాలో మారేడుమిల్లి, రంపచోడవరం, వై.రామవరం ఎగువ ప్రాంతం, అరకు, అనంతగిరి, పెదబయలు, డుంబ్రిగుడ తదితర ప్రాంతాల్లో జాఫ్రా అధికంగా సాగు చేస్తున్నారు. నవంబర్ నెలలో పూతకు వచ్చి ఫిబ్రవరి, మార్చి నెలల్లో పంట కోతకు వస్తుంది. జాఫ్రా విత్తనాల నుంచి బిక్సిన్ ఆయిల్ తీస్తున్నారు. జాఫ్రా విత్తనాలను నీడలో పది శాతం తేమ ఉండే విధంగా అరబెట్టాలి. అప్పుడే విత్తనాలు నుంచి బిక్సిన్ ఆయిల్ ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంటుంది. ఎకరం జాఫ్రా తోటలో సుమారు 250 మొక్కలు ఉంటాయి. 400 కిలోల వరకు జాఫ్రా విత్తనాలు సేకరించవచ్చు. క్యాన్సర్ మందుల తయారీలో, చర్మ వ్యాధులు నివారణకు, లిప్‌స్టిక్ తయారీ, ఫుడ్ కలర్ తయారీలో వినియోగిస్తున్నారు. విదేశాల్లో **నేచురల్ కలర్‌గా జాఫ్రాను వాడడంతో విదేశీ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.**

ఐదుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు

పీవో సూరజ్‌గనోరే జాఫ్రాకు మంచి మార్కెట్ కల్పించేందుకు ఐదుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు అగ్రికల్చర్ అధికారి(పీఏవో), ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి (పీహెచ్‌వో), అగ్రికల్చర్ డైరెక్టర్ (ఏడీ), ఏపీవో ఎన్ఆర్‌జీఎస్, ఉద్యానశాఖ హెచ్‌వోలతో కమిటీని ఏర్పాటు చేశారు. వీరికి పది గ్రామాల చొప్పున అప్పగించారు. ఆయా గ్రామాల్లో జాఫ్రా పండిస్తున్న రైతులకు మార్కెట్, విత్తనాలు సేకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలి. ఇప్పటికే చాలా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఇటీవల ఐటీడీఏలో పీవో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గుజరాత్, తమిళనాడు,హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు హాజరయ్యారు. కిలో రూ.150 చెల్లించి జాఫ్రా విత్తనాలు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చారు.

ఈ ఏడాది ధర బాగుంది



ఈ ఏడాది జాఫ్రా ధర బాగుంది. ఐటీడీఏ అధికారులు జాఫ్రా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టడంతో బయట వ్యాపారులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. జాఫ్రాను సాగు చేసేందుకు బయట వ్యాపారుల నుంచి డబ్బులు తీసుకోవడం వల్ల వారు నిర్ణయించిన ధరకు రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. అలాంటి పరిస్థితి నుంచి గిరిజన రైతులు గట్టెక్కే పరిస్థితులు కల్పించాలి.

– దూడ దేవిడ్‌రాజ్, చట్లవాడ, మారేడుమిల్లి మండలం

వెయ్యి టార్పాలిన్ల పంపిణీ



గిరిజన రైతులకు వెయ్యి టార్పాలిన్లు పంపిణీ చేశాం. జాఫ్రా విత్తనాలు అరబెట్టుకునేందుకు టార్పాలిన్లు ఉపయోగపడతాయి. నీడలో అరబెట్టడం వల్ల 10శాతం తేమ ఉండేలా చూడవచ్చు. రైతులు జాఫ్రా చెట్టు నుంచి కాయలు సేకరించేందుకు సికేచర్లు(కత్తులు) అడుగుతున్నారు. వచ్చే ఏడాదికి ఏర్పాటు చేస్తాం. పీవో జాఫ్రా కొనుగోలుపై దృష్టి పెట్టడంతో దళారులు ఎక్కువ రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

– కె చిట్టిబాబు, పీహెచ్‌వో, రంపచోడవరం ఐటీడీఏ

అభివృద్ధి చేసినా తట్టుకోలేరా?

- టీడీపీ నాయకులపై అంబేడ్కర్ కాలనీ వాసుల ఆగ్రహం
- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిమస్తామని స్పష్టం చేసిన స్థానికులు


మాట్లాడుతున్న అంబేడ్కర్ కాలనీ వాసులు

చింతపల్లిరూరల్: జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం అని అంబేడ్కర్ కాలనీ వాసులు అన్నారు. మండల కేంద్రంలో కాలనీలో వాసులంతా కలిసి మంగళవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్దిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి టీడీపీ నేతలు ఓర్వలేరా అని ప్రశ్నించారు? పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అంబేడ్కర్ కాలనీలో శనివారం గూడులేక నివాసముంటున్న బడుగు,బలహీన వర్గాల ప్రజలకు 20 కుటుంబాలకు 200 పైకప్పు రేకులు పంపిణీ చేశారన్నారు. దీనిపై టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని వారు చెప్పారు. టీడీపీ నాయకులు ఏనాడైనా గిరిజనులకు మేలు చేశారా అని ప్రశ్నించారు. పాడేరు ఎమ్మెల్యే స్థానిక పేదల ఇళ్ల కోసం పైకప్పు రేకులు ఇవ్వడం తప్పా?దీనిపై తప్పుడుప్రచారాలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలను ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని, ఈ విషయాన్ని టీడీపీ నాయకులు తెలుసుకోవాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి టీడీపీకి మళ్లీ గుణపాఠం చెబుతామన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, నాయకులుదారబాబు, నాగేష్, సోమరాజు, దానియల్‌పాల్గొన్నారు.

'కల్యాణమస్తు, షాదీతోఫా' విడుదల


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ విజయ సునీత, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

- 83 జంటలకు రూ.78.75లక్షల లబ్ధి
- కలెక్టర్ విజయ సునీత

సాక్షి,పాడేరు: మంచి ఆశయంతో పేద ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫాల ద్వారా ఆర్థిక సాయం అందజేస్తోందని కలెక్టర్ ఎం.విజయసునీత తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు సంబంధించి వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫాల ఆర్థిక సాయాన్ని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విడుదల చేశారు. జిల్లాలో 83 జంటలకు రూ.78.75లక్షల మేర లబ్ధి చేకూరింది. ఆ నమూనా చెక్‌ను కలెక్టర్ విజయ సునీతతో పాటు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిలు లబ్ధిదారులకు అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని కలెక్టరేట్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి ఈ ఆర్థికసాయం అందజేసినట్టు చెప్పారు. అరకులోయ నియోజకవర్గంలో 32 జంటలకు రూ.32.50 లక్షలు, పాడేరు నియోజకవర్గంలో 20 జంటలకు రూ.18.85 లక్షలు, రంపచోడవరం నియోజకవర్గంలో 31జంటలకు రూ.27.40 లక్షలను ప్రభుత్వం జమచేసినట్టు చెప్పారు. మహిళలకు 18 ఏళ్లు, పురుషులకు 21ఏళ్లు నిండడంతో పాటు 10వ తరగతి తప్పనిసరిగా ఉత్తీర్ణులవ్వాలనే నిబంధన వల్ల బాల్యవివాహాల నిర్మూలన, ప్రాథమిక విద్యాభివృద్ధికి మేలు జరుగుతుందన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించడంతో పాటు వివాహ వయస్సు దాటిన తరువాత గౌరవప్రదంగా వివాహాలు జరిపే లక్ష్యంతో ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. ఆర్థిక సాయం పొందిన 83 జంటలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ మురళీ, సాంఘికసంక్షేమశాఖ డీడీ జనార్ధనరావు, కల్యాణమస్తు సమన్వయకర్త జగన్‌మోహన్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- నేడు శ్రీశారదా పీఠానికి సీఎం వైఎస్ జగన్
- రాజశ్యామల యాగంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి


సీఎం వైఎస్ జగన్ రాక సందర్భంగా సుందరంగా ముస్తాబైన శ్రీశారదాపీఠం


ఏర్పాట్లను సమీక్షిస్తున్న జాయింట్ సీపీ ఫకీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ

పెందుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విశాఖ శ్రీశారదా పీఠాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫకీరప్ప, డీసీపీ–2 సత్యనారాయణ, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఏర్పాట్లపై పీఠం ప్రతినిధులతో సమీక్షించారు. మధ్యాహ్నం ఎయిర్‌పోర్టు నుంచి పీఠం వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. సీఎంను చూసేందుకు భారీ ఎత్తున ప్రజలు తరలిరానుండడంతో ఎక్కడికక్కడ బారీకేడ్లు ఏర్పాటు చేశారు. చినముషిడివాడ ప్రధాన కూడలి నుంచి పీఠం వరకు ప్రత్యేకంగా రెయిలింగ్ అమర్చారు. మరోవైపు ముఖ్యమంత్రి హోదాలో నాలుగోసారి పీఠానికి వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికేందుకు పీఠం ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మరోవైపు సీఎంను సాదరంగా స్వాగతించేందుకు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సీఎం వైఎస్ జగన్ పర్యటన ఇలా..

బుధవారం ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి బయలుదేరనున్న సీఎం వైఎస్ జగన్ గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో 11.20 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో చినముషిడివాడలోని శ్రీశారదా పీఠానికి 11.40 గంటలకు వస్తారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి పీఠంలోని దేవతామూర్తులకు సీఎం జగన్ ప్రత్యేక పూజలు చేస్తారు. రాజశ్యామల యాగంలో పాల్గొంటారు. దాదాపు గంట పాటు పీఠంలో జరగనున్న పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సీఎం పాలుపంచుకుంటారు. అనంతరం 12.55 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని గన్నవరం బయలుదేరుతారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ బాధ్యత హెచ్‌ఎంలదే

- ఐటీడీఏ పీవో అభిషేక్
- ఇద్దరు హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసుల జారీకి ఆదేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అభిషేక్

పాడేరు : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పూర్తి బాధ్యత ఈ పాఠశాల హెచ్‌ఎంలపైనే ఉందని, నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ హెచ్చరించారు. ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం 11 మండలాల ఏటీడబ్ల్యూవోలు, హెచ్‌ఎంలు, డిప్యూటీ వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న డిప్యూటీ వార్డెన్ల పనితీరు మార్చుకోవాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, ఆశ్రమ వసతి గృహాల నిర్వహణ, ఇటీవల కాలంలో ఆశ్రమ వసతి గృహాల్లో చోటుచేసుకున్న విద్యార్థుల మరణాలపై మండలాల వారీగా సమీక్షించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురై మృతి చెందడంపై తీవ్రంగా స్పందించారు. వసతి గృహాల్లో గిరిజన విద్యార్థులు మరణిస్తే సమగ్రమైన విచారణ జరిపి పాఠశాల హెచ్‌ఎం, వసతి గృహ డిప్యూటీ వార్డెన్లను సస్పెండ్ చేస్తామని, అవసరమైతే ప్రభుత్వానికి సరెండర్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు అనారోగ్యం బారిన పడినా, మృతిచెందినా వెంటనే ఆ సమాచారాన్ని గిరిజన సంక్షేమ శాఖ డీడీకి సమాచారం చేరవేయాలన్నారు. గిరిజన విద్యార్థుల కోసం పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.

రూ.5.50లక్షలతో సబ్బుల కొనుగోలు

గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థుల చర్మ వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం రూ.5.50 లక్షలతో చర్మ వ్యాధుల నివారణ సబ్బులను కొనుగోలు చేసి, పంపిణీ చేస్తామన్నారు. డిప్యూటీ వార్డెన్ల పోస్టుల నియామకం కోసం పెట్టే శ్రద్ధ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై డిప్యూటీ వార్డెన్ల నియామకాల కోసం సిఫార్సులు వస్తే వారిని సస్పెండ్ చేస్తామన్నారు.

హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు

ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై స్పష్టమైన సమాధానాలు చెప్పని ఇద్దరు హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ ఐ.కొండలరావుకు ఆదేశాలు జారీ చేశారు. కొయ్యూరు గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ఎస్.దేవమూర్తి, హుకుంపేట బాలుర ఆశ్రమ పాఠశాల–2 హెచ్‌ఎం శోభా నాగభూషణంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ఐటీడీఏలో ఏర్పాటు చేసిన హెల్త్ కాల్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 180042500004 నంబర్‌కు ఫోన్ చేసి సేవలను పొందాలన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ కొండలరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ జమల్‌బాషా, ఏటీడబ్ల్యూవోలు రజనీ, మల్లికార్జునరావు, వెంకటరమణ, క్రాంతి, హెచ్‌ఎంలు, డిప్యూటీ వార్డెన్లు పాల్గొన్నారు.

గిరిజన యువత అన్ని రంగాల్లో రాణించాలి

అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్


వాలీబాల్ విజేతలతో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్

ముంచంగిపుట్టు: గిరిజన యువత అన్ని రంగాల్లో రాణించాలని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్ అన్నారు. సీఆర్‌పీఎఫ్198 బెటాలియన్ కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు ముంచంగిపుట్టులో మంగళవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు.కించాయిపుట్టు, ఏనుగురాయి, సుజనపేట, దారపల్లి, జంగంసరియా, చిప్పపుట్టు గ్రామాలకు చెందిన జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలైన ఏనుగురాయి, కించాయిపుట్టు జట్లకు సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్ బహుమతులు, వాలీబాల్ కిట్లు, టీషర్టులు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వనభసింగి సర్పంచ్ లక్ష్మణ్, సీఆర్‌పీఎఫ్ ఈ / 198 బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

జగనన్న ఆశయ సారథులు గ్రామ వలంటీర్లు

ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి


గ్రామ వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు నేరుగా గడప వద్దకే అందిస్తూ జగనన్న ఆశయ సారథులుగా గ్రామ వలంటీర్లు పనిచేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పట్టణంలోని మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం గ్రామ వలంటీర్ల వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమసేవలందించిన గ్రామ వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ విశేష సేవలు అందిస్తున్నారన్నారు. వీరి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తూ ప్రోత్సాహకాలు, సత్కారాలు చేస్తూ తగిన గౌరవం ఇస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్లపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడా గ్రామ వలంటీర్ల సేవలు రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమన్నారు. మన రాష్ట్రంలో ఉన్న గ్రామ వలంటీర్ల వ్యవస్థను దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మెచ్చుకొని ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం గొప్ప విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వనుగు బసవన్నదొర, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడ చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, పీఏసీఎస్ చైర్‌పర్సన్ లకే రామసత్యవతి, మండల గ్రామ సచివాలయ కన్వీనర్ పలాసి కోటేశ్వరరావు, గ్రామ వలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్మా రాంబాబు, గ్రామ వలంటీర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సురేష్‌బాబు పాల్గొన్నారు.

టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణతకు కృషి

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే


ఇర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు టెన్త్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా, ఎక్కువ మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అన్నారు. రంపచోడవరం సమీపంలోని ఇర్లపల్లిలోని గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమ పాఠశాలను పీవో మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ఏవిధంగా అమలు చేస్తున్నారో పరిశీలించారు. టెండర్‌దారులు నిత్యావసర సరుకులు, కాయగూరలు, వారానికి రెండు రోజులపాటు కోడి మాంసం ఏ విధంగా సరఫరా చేస్తున్నారో ఆరా తీశారు, స్టాకు రికార్డులను పరిశీలించి, సమీక్ష నిర్వహించారు. పీవో వెంట డీడీ అబ్బలోము, ఏటీడబ్ల్యూవో రామతులసి, హెచ్‌ఎం రాజేశ్వరి ఉన్నారు.


బాంబుల మోత

నింగి..నేల..నీరు విన్యాసాల హోరు

- అబ్బురపరిచిన ఫైనల్ రిహార్సల్స్
- రేపు తుది ప్రదర్శన.. హాజరుకానున్న రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్

బీచ్‌రోడ్డు: బహుళ దేశాల నౌకాదళ విన్యాసాలు(మిలాన్–2024)కు విశాఖ సాగరతీరం సర్వసిద్ధమైంది. ఇందుకు సంబంధించిన ఫైనల్ రిహార్సల్స్‌ను మంగళవారం ఇండియన్ నేవీ ప్రదర్శించింది. మిగ్, హాక్ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు, హెవీ హెలికాప్టర్ల విన్యాసాలు, పారాచూట్ డ్రైవ్‌లు, విపత్తులు, తీవ్రవాదులు దాడులు చేసిన సమయంలో చేసే ఆపరేషన్లను కమాండోలు అద్భుతంగా ప్రదర్శించి అబ్బురపరిచారు. అనంతరం జరిగిన సిటీ పరేడ్, రక్షణ బలగాల కవాతు, సంప్రదాయ నృత్య ప్రదర్శన, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ ప్రదర్శన ఆకట్టుకుంది. మిలాన్ 2024లో భాగంగా 50కు పైగా దేశాలతో భారత నేవీ హార్బర్ ఫేజ్ విన్యాసాలు, సిటీ పరేడ్ గురువారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ హాజరుకానున్నారు.






రెస్క్యూ డెమో


చిన్నారుల ఆనందం


వివిధ దేశాల జాతీయ జెండాలతో బీచ్‌రోడ్డు




మిలాన్ ఫైనల్ రిహార్సల్స్‌లో సాయుధ బలగాల కవాతు


విన్యాసాలు వీక్షిస్తున్న నేవీ కుటుంబం


తీరంలో యుద్ధ నౌకలు


రిహార్సల్స్‌కు వచ్చిన నేవీ కుటుంబాలు


ఆకట్టుకున్న రెస్క్యూ డెమో

సింథియా: మిలాన్-2024లో ప్రధాన దశ అయిన అండర్ వాటర్ సెర్చ్ అండ్ రెస్క్యూ డెమోను మంగళవారం నిర్వహించారు. భారత నేవీ డీప్ సబ్‌మెరైన్స్ రెస్క్యూ వెహికల్ ద్వారా అత్యాధునిక సబ్‌మెరైన్ రెస్క్యూ డెమో జరిగింది.


విన్యాసాలు వీక్షిస్తున్న జనం

ద్విచక్ర వాహనం బోల్తా : ఇద్దరికి తీవ్ర గాయాలు

చింతపల్లిరూరల్: ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తాపడిన ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలో పెద్దగెడ్డ సమీపంలో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. గూడెంకొత్తవీధి మండలం రామగెడ్డకి చెందిన వనపల రాకేష్, రింతాడకి చెందిన సాకేరి ప్రసాద్‌లు ద్విచక్ర వాహనంపై చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళుతుండగా మార్గ మధ్యంలో పెద్దగడ్డ సమీపంలో వాహనం స్కిడ్ అయ్యిపడిపోవడంతో ఆ ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఆస్పత్రికి తరలించారు.

కేజీహెచ్‌లో 'నవ్య'సేవలు

మహారాణిపేట: కేజీహెచ్‌లో క్యాన్సర్ సేవల్లో నవ్యతకు అంకురార్పణ జరిగింది. క్యాన్సర్ రోగుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సేవా సంస్థ 'నవ్య'తో పాటు బాధితుల ప్రాణాలు కాపాడేందుకు పాటుపడుతున్న టాటా మెమోరియల్ ఆసుపత్రి సౌజన్యంతో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కేజీహెచ్‌లో నవ్య ప్రాజెక్టు కార్యకలాపాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కేజీహెచ్‌లో రేడియేషన్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ పాండురంగ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టాటా మెమోరియల్ అనుబంధ హోమీ బాబా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, కెజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, నవ్య ప్రతినిధి డాక్టర్ నితి మాథుర్, నవ్య వ్యవస్థాపకులు డాక్టర్ నరేష్ రామరాజన్, మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతులు డాక్టర్ శిల్ప, డాక్టర్ రాఘవేంద్ర నాయక్, సి.ఎస్ ఆర్.ఎమ్.ఓ డాక్టర్ లక్ష్మీ తులసి ఈ సేవలను ప్రారంభించారు. అనంతరం కొందరు క్యాన్సర్ బాధితుల ఆరోగ్య నివేదికలను వెబ్ పోర్టల్ అప్‌లోడ్ చేసి, జాతీయి స్థాయి నిపుణుల సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో నవ్య ప్రాజెక్టు సేవలు సమకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానిది కీలక పాత్ర అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, సంబంధిత మంత్రులు కేంద్ర ఆరోగ్య వర్గాలతో నిరంతరం సంప్రదింపులు జరిపారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో కేవలం క్యాన్సర్ ఆరోగ్య సేవల కోసం ఏటా రూ.600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. ఇందులో సింహభాగం జిల్లా ఆసుపత్రులకు కేటాయించిందని తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

చింతపల్లిరూరల్: గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలో అంజలి శనివారం, కిటుముల పంచాయతీల్లో పకాభు, జాజులపాలెం, సింగవరం, చిన్నయ్యపాలెం, అంజలి శనివారం, బుసులుకోట, భీముడిసట్టు గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఆయనను గిరిజనులు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో చిన్నయ్యపాలెం గ్రామం నుంచి టీడీపీ నాయకులు కిముడు పెద్ద సత్యనారాయణ, లకే రామచంద్రరావు, రాజారావు, వనుము చిన్నబ్బాయి, కిముడు భింబాబు, వనుము వెంకటేశ్వరులు, కిముడు రత్నకుమారి, కె.కృష్ణ కుమారితో పాటు 26 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. వీరిని విశ్వేశ్వరరాజు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసికట్టుగా పోటీచేసినా వైఎస్సార్‌సీపీదే విజయం తథ్యమన్నారు. రాష్ట్రంలో జగనన్న చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల ప్రజలు నేడు వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేశారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ వెంగళరావు, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, సర్పంచ్‌లు వనుము రమణమ్మ, కొర్ర రఘునాథ్, లోతా పండయ్య, నాయకులు గంగన్నపడాల్, రామారావు, కళ్యాణ్, పోతురాజు, బాలరాజు, లోవరాజు, వార్డు సభ్యులు, కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ రిసోర్స్ పర్సన్ ట్రైనింగ్‌కు నాగబాబు


ధ్రువపత్రం అందుకుంటున్న నాగబాబు

అరకులోయటౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి పసుపులేటి నాగబాబు డిల్లీలోని జెఎన్‌యూలో జరిగిన నాలెడ్జ్ రిసోర్స్ పర్సన్ ట్రైనింగ్‌కు హాజరైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 19వ తేదీ వరకు జరిగిన నూతన విద్యా విధానం మేజర్, మైనర్ భాగంగా రాజనీతి శాస్త్రాలకు సంభందించి శిక్షణ పొందినట్టు నాగబాబు తెలిపారు. శిక్షణలో తాను ప్రధానమంత్రి సంగ్రాహాలయ చరిత్రపై పేపర్ ప్రజంటేషన్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కళాశాల కొలిజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలా భాస్కర్, జెఎన్‌యూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శాంతి చేతుల మీదుగా ధ్రువపత్రం పొందినట్టు నాగబాబు తెలిపారు.

ఏటీడబ్ల్యూవో పరామర్శ


విద్యార్థినితో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్

కొయ్యూరు: పాడేరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొయ్యూరు గురుకుల పాఠశాల విద్యార్థి కె.ప్రశాంత్‌ను ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ మంగళవారం పరామర్శించారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంత్ తల్లిదండ్రులు పాడేరు ఆస్పత్రిలో జాయిన్ చేయాలని కోరడంతో వారి కోరిక మేరకు అతడిని ఇక్కడ చేర్పించామన్నారు. వైరల్ జ్వరంతో నీరసం కావడంతో అతనిని ఆస్పత్రిలో జాయిన్ చేశామన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని హెచ్ఎంలకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

కలెక్టర్ విజయసునీతకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు

సాక్షి,పాడేరు: కలెక్టర్ ఎం.విజయసునీతను కలెక్టరేట్‌లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.


కలెక్టర్ విజయ సునీతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, మెడికల్ కౌన్సిల్ సభ్యుడ నరసింగరావు దంపతులు

మంత్రి అమర్‌నాథ్‌కు ఎమ్మెల్యే సన్మానం

సాక్షి,పాడేరు: వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులైన జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను అరకు ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు చెట్టి పాల్గుణ మంగళవారం విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి అమర్‌నాథ్‌కు శాలువా కప్పి ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సన్మానించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్‌ను సన్మానిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నేతలు

నేడు మెగా జాబ్ మేళా

చోడవరం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ తెలిపారు. ఎన్జీవో సంస్థ నిర్మాణ్ ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ సహకారంతో నిర్వహించనున్న ఈ మేళాలో పదికి పైగా కంపెనీలు పాల్గొంటాయన్నారు. పదో తరగతి నుంచి ఆపై ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ చదివిన నిరుద్యోగులు హాజరు కావాలన్నారు. విద్యార్హత, ఎక్స్‌పీరియన్స్ ఉంటే వాటికి సంబంధించిన జెరాక్సు ప్రతులు, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో కూడిన రెజ్యూమెలతో ఉద్యోగ మేళాకు హాజరు కావాలని సూచించారు. వివరాల కోసం ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ హెచ్ సుధీర్‌ను 778068 88683 సంప్రదించాలన్నారు.


గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్టు

రోలుగుంట: మండలంలోని గంజాయి రవాణా ప్రాంతాల్లో కొత్తకోట సీఐ ఎల్.అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఎస్సై ఎల్.సురేష్, సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు చేశారు. అర్ల పంచాయతీలో ఆటోలో గంజాయిని తరలించడానికి సిద్ధమైన డ్రైవర్‌తో కలిపి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి ఆచూకీ తెలియడంతో పైలట్‌గా వ్యవహరించిన వ్యక్తి ద్విచక్ర వాహనం వదిలి పరారయ్యాడు. నిందితుల నుంచి 120 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 6 లక్షలుగా అంచనా. జి.మాడుగుల మండలం కొయిగుంటలో గంజాయి కొనుగోలు చేసి అర్ల పంచాయతీకి తరలించి ఆటోలో లోడు చేస్తూ పట్టుబడ్డారు. ఈ కేసులో ధర్మరాజు, గంగన్నదొర, స్వామి నాయుడు , బియ్యాల అప్పలనాయుడు ఉన్నారన్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు. వీరిలో అప్పలనాయుడుపై పీడీ యాక్టు ఉందన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గర్భిణుల కోసం అమలు చేస్తున్న పథకాల వివరాలతో కూడిన బోర్డులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. తన చాంబర్‌లో మంగళవారం వైద్యాధికారులు, ఏడీఎంహెచ్‌ఓతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో సూరజ్ గనోరే మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో చేరిన గర్భిణులకు ప్రతీ రోజు పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పీహెచ్‌సీల్లో గర్భిణులకు అందుతున్న వైద్య సేవలపై పీవో ఆరా తీశారు. పీహెచ్‌సీల వారీగా ఉన్న గర్భిణులు, ఇప్పటి వరకు జరిగిన డెలివరీ కేసులు తదితర విషయాలను వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. పీహెచ్‌సీల్లో గర్భిణులు రిజిస్ట్రేషన్, జనని సురక్ష యోజన పథకం, పీఎం మాతృత్వ పథకం ద్వారా ఆస్పత్రిలో ప్రసవాలు, చెల్లించిన పారితోషకాలపై వైద్యులతో మాట్లాడారు. లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని సూచించారు. బర్త్‌వెయింటింగ్ హాల్స్‌ని సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్యం చేయాలన్నారు. ఏజెన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గ్రామాల్లో సికిల్‌సెల్ ఎనీమియా టెస్టులు చేయాలన్నారు. టెస్టులు చేసేందుకు అవసరమైన కిట్లుపై ఆరా తీశారు. ఏడీఎంహెచ్‌వో ప్రశాకం, వైద్యులు శిరీష, రాధిక, వినోద్, నిరంజన్, సునీత, ఎంపీహెచ్‌ఓ పీటర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీవో సూరజ్‌గనోరే